మూడోసారి బీఆర్ఎస్ విజయం ఖాయం

తెలంగాణ రాష్ట్రానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆరే మళ్లీ ముఖ్యమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ బీఆర్ఎస్ కార్మిక విభాగం అధ్యక్షుడు మోతె శోభన్‌రెడ్డి తమిళనాడులోని విశిష్ట దేవాలయమైన అరుణాచలేశ్వర దేవాలయం (అన్నామలైయర్), తిరుమల శ్రీ వేంకటేశ్వరస్వామి దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేసీఆర్ క్షేమంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా శోభన్‌రెడ్డి మాట్లాడుతూ కేసీఆర్, ఆయన కుటుంబసభ్యులు ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఆకాంక్షించారు. ప్రజల మద్దతు పుష్కలంగా ఉన్న బీఆర్ఎస్ మూడో సారి అధికారంలోకి వస్తుందని, హ్యాట్రిక్ సీఎంగా కేసీఆర్ చరిత్ర సృష్టిస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో టీటీయూసీ నాయకులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

– ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 30:

రేషన్ షాపును తనిఖీ చేసిన కార్పొరేటర్

సీతాఫల్‌మండిలోని రేషన్ షాపును తనిఖీ చేస్తున్న కార్పొరేటర్ హేమ

సికింద్రాబాద్,సెప్టెంబర్30: సీతాఫల్‌మండిలోని రేషన్ పంపిణీ దుకాణాన్ని డివిజన్ కార్పొరేటర్ సామల హేమ ఆకస్మిక తనిఖీ చేశారు.ప్రజల నుంచి వస్తున్న ఫిర్యాదులకు స్పందించి తనిఖీ చేపట్టినట్లు హేమ అన్నారు.అనంతరం ఆమె మాట్లాడుతూ.....రేషన్ షాపుల ద్వారా పేద ప్రజలకు బియ్యం పంపిణీని ప్రభుత్వం చేపడుతుందని అన్నారు.అప్పటి నుంచి ఇప్పటి వరకు ఈవ్యవస్థ పేద ప్రజలకు అత్యంత కీలకంగా వ్యవహరిస్తుందని దీని ద్వారానే ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యం తదితర ఆహార పదార్థాలు ప్రజలకు అందుతున్నాయని అని చెప్పారు.రేషన్ కార్డులో ఉన్న కుటుంబ సభ్యులు తప్పని సరిగా షాపుల్లో కేవైసీని చేసుకోవాల్సందిగా కోరారు.అక్టోబర్ నెల మొత్తం ఈప్రాసెస్ నడుస్తుందని తెలిపారు.ఈకార్యక్రమంలో రేషన్ డీలరు రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్ అభివృద్ధికి కృషి

కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మిని సన్మానిస్తున్న బస్తీ మహిళలు

అడ్డగుట్ట, సెప్టెంబర్ 30 : డివిజన్‌లోని బస్తీ, కాలనీలను అందంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మీ శ్రీనివాస్ అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని లోహియనగర్, కొండారెడ్డి పార్కు ప్రాంతాల్లో సీవరేజీ పైపులైన్ పనులకు కార్పొరేటర్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... కోట్ల రూపాయల వ్యయంతో అడ్డగుట్టను అభివృద్ధి చేస్తున్నామని ఆమె అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, జలమండలి సెక్షన్ మేనేజర్‌లు స్రవంతి, నిఖితారెడ్డి, పార్టీశ్రేణులు సత్తయ్య గౌడ్, పెండెం మనోహర్, శ్రీనివాస్ గౌడ్, పొన్నాల రాజు, మహ్మద్, వసంత, వడ్లూరి రవి, రామప్ప చారీ, సుజాత, రజినితో పాటు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి

• మాస్ క్లీనింగ్ యాక్టివిటీని విజయవంతం చేయాలి • డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి

డిప్యూటీ మేయర్ శ్రీలత శోభన్‌రెడ్డికి ఆహ్వాన పత్రికను అందజేస్తున్న ఎస్ఎఫ్ఏలు

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 30: స్వచ్ఛతా హీ సేవా (ఎస్‌హెచ్ఎస్) 2023 పేరుతో జీహెచ్ఎంసీ, రాంకీ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మాస్ క్లీనింగ్ యాక్టివిటీని జయప్రదం చేయాలని డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్‌రెడ్డి పిలుపునిచ్చారు. సంబంధిత ఎస్ఎఫ్ఏలు తార్నాకలోని డిప్యూటీ మేయర్ క్యాంపు కార్యాలయంలో కలిసి కార్యక్రమానికి సంబంధించిన ఆహ్వానపత్రికను ఆమెకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన సిద్ధాంతాల్లో భాగంగా మన పరిసరాలను శుభ్రపరుచుకోవాలని సూచించారు. జీహెచ్ఎంసీ అధికారులు కూడా ప్రజల్లో అవగాహన కల్పించి, అనునిత్యం పరిసరాలు శుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. తార్నాక డివిజన్‌లోని లాలాపేటలో ఉన్న ప్రొఫెసర్ జయశంకర్ స్టేడియంలో ఆదివారం ఉదయం పది గంటలకు నిర్వహించనున్న ఈ యాక్టివిటీని విజయవంతం చేయాలని కోరారు.

తపాలా సేవలపై అవగాహన సదస్సు

అవగాహన సదస్సులో మాట్లాడుతున్న రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్

బొల్లారం,సెప్టెంబర్ 30: కంటోన్మెంట్ ఏడో వార్డు తిరుమలగిరి తపాలా శాఖ ఆధ్వర్యంలో నూతనంగా ప్రవేశ పెట్టిన పథకాలు పోస్టాపీస్ సేవలపై శనివారం అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తపాలా శాఖ అధికారులు ఏఎస్పీ దండయ్య,పద్మ,రిటైర్డ్ ఏఎస్పీ నర్సింగ రావు,రాష్ట్ర బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మన్ గజ్జెల నాగేశ్,బోర్డు మాజీ సభ్యుడు శ్యామ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తపాలా శాఖ ఆధునిక పద్ధతిలో ప్రజలకు ఉపయోగకరమైన పథకాలను ప్రవేశ పెట్టిందని,ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డివిజనల్ సెక్రటరీ శ్రీనివాస చారి,ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు రమణ మూర్తి,తపాలా శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఇంజినీరింగ్ విద్యార్థుల సిటీ టూర్

సిటీ టూర్‌ను జెండా ఊపి ప్రారంభిస్తున్న ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్

ఉస్మానియా యూనివర్సిటీ, సెప్టెంబర్ 30: ఉస్మానియా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాలలోని అన్ని విభాగాలలో బీఈ మొదటి సెమిస్టర్‌లో చేరిన విద్యార్థులకు నిర్వహిస్తున్న ఇండక్షన్ ప్రోగ్రామ్‌లో భాగంగా శనివారం సిటీ టూర్‌ను నిర్వహించారు. ఆరు బస్సుల్లో విద్యార్థులు ఓయూ క్యాంపస్ మొత్తంతో పాటు నగరంలోని దర్శనీయ ప్రదేశాలను సందర్శించారు. ఈ బస్సులకు కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు అసెంబ్లీ, పబ్లిక్ గార్డెన్, రవీంద్ర భారతి, సెక్రటేరియట్, అంబేద్కర్ విగ్రహం, తెలంగాణ అమరవీరుల జ్యోతి, ట్యాంక్‌బండ్, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, విప్రో, ఇన్ఫోసిస్, హైటెక్ సిటీ, మైండ్ స్పేస్, వేవ్ రాక్, పెద్దమ్మగుడి, కేబుల్ బ్రిడ్జి, ఐకియా తదితర ప్రదేశాలను సందర్శించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ శ్రీరాం వెంకటేశ్ మాట్లాడుతూ ఈ ట్రిప్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు నగరం పట్ల అవగాహన కలుగుతుందని అన్నారు. క్యాంపస్‌లో అందుబాటులో ఉన్న మౌలిక సదుపాయాల గురించి తెలుసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు.

గణపతి ఆలయంలో హుండీ లెక్కింపు

మారేడ్‌పల్లి, సెప్టెంబర్ 30: సికింద్రాబాద్ గణపతి ఆలయంలో శనివారం హుండీ లెక్కింపు నిర్వహించారు. ఆలయ ఈఓ వినోద్, చైర్మన్ ఓదెల సత్యనారాయణ పర్యావేక్షణలో 24 రోజుల హుండీ భక్తులు, ఆలయ పాండలి సభ్యులు, సిబ్బంది, అధికారులు లెక్కించారు. హుండీ ద్వారా ఆలయానికి రూ. 12,92,410 లక్షల ఆదాయం వచ్చినట్లు ఈఓ వినోద్ వెల్లడించారు. ఆలయాన్ని మరింత అభివృద్ధి పరిచేందుకు భక్తులు, దాతలు ముందుకు రావాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి సభ్యులు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

కంటోన్మెంట్‌లో మహాశ్రమదాన్ డ్రైవ్..

కంటోన్మెంట్ ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని రక్షణశాఖ అదనపు డీజీడీఈ సోనమ్ యంగ్‌డాల్ సూచించారు. శనివారం బోర్డు పరిధిలోని అన్నానగర్, బోయిన్‌పల్లి మార్కెట్ యార్డు, జూబ్లీ బస్టాండ్, పికెట్, కంటోన్మెంట్ వర్క్‌షాప్, మడ్‌ఫోర్డ్ ప్రాంతాల్లో నిర్వహించిన మహాశ్రమదాన్ డ్రైవ్‌లో బోర్డు సీఈఓ మధుకర్ నాయక్‌తో పాటు బోర్డు సిబ్బందితో కలిసి డీజీడీఈ సోనమ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిసరాల పచ్చదనం, పరిశుభ్రత వంటి అంశాలపై అవగాహన కల్పించడంతో పాటు ఏక్ తారీఖ్ ఏక్ గంట కార్యక్రమంపై అవగాహన చేసేందుకు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు.

–కంటోన్మెంట్, సెప్టెంబర్ 30

లోన్ యాప్ వేధింపులు.. యువకుడి ఆత్మహత్య

ఎర్రగడ్డ, సెప్టెంబర్ 30: లోన్ యాప్ వేధింపులకు మరో యువకుడు బలయ్యాడు. వేధింపులతో మనస్తాపానికి గురైన ఆ యువకుడు విషం తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. బోరబండ పీఎస్ పరిధిలో ఈ సంఘటన వెలుగు చూసింది. వివరాలు.. ఎస్పీఆర్‌హిల్స్ బ్రహ్మశంకర్‌నగర్‌కు హనుమంతు కుమారుడు దండుగుల విజయకుమార్(22) ప్రైవేటు సంస్థలో ఉద్యోగం చేసేవాడు. శుక్రవారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో విషం తాగి అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. అప్పుడే ఇంటికి చేరుకున్న కుటుంబ సభ్యులు విజయకుమార్‌ను ఓ ప్రైవేటు దవాఖానకు తరలించగా అప్పటికే అతడు మృతి చెందాడు. ఈ మేరకు అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకుని ఎస్సై తుల్జారాంనాయక్ దర్యాప్తు జరుపుతున్నట్లు సీఐ కామల్ల రవికుమార్ తెలిపారు. కాగా విజయకుమార్ ఆన్‌లైన్ యాప్ ద్వారా అప్పు తీసుకున్నాడని.. సదరు యాప్ వాళ్ల వేధింపులే అతడి ఆత్మహత్యకు కారణమని తెలిసింది. అసభ్యకరమైన మెసేజ్‌లను విజయకుమార్‌తో పాటు అతడి స్నేహితులకు కూడా పంపించి వేధించారు. అవమానాన్ని తట్టుకోలేక ఆ యువకుడు ఆత్మహత్యకు పాల్పడినట్లు తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE I JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURTS AT SEC'BAD
O.S.No. 327 of 2018

Between:
Canara Bank, Picket Branch, Sec'bad ...Plaintiff
And
Smt. C.Bharathi and others ...Defendants

To
1. Smt. C.Bharathi, W/o. C.Ramulu, Aged about 52 years, Occ: Business, R/o. 3-9-346, Plot No. 86, Sanjeeva Nagar, Maredpally, Sec'bad.
2. Sri C.Ramulu, S/o. Sri Mallaiah, Aged about 56 years, R/o. 3-9-346, Plot No. 86, Sanjeeva Nagar, Maredpally, Sec'bad.
3. Sri V. Kumar Raju, S/o. Sri K.Shankar Rao, Aged Major, R/o. Plot No. 4, Syndicate Bank Colony, West Marredpally, Sec'bad.

Take notice that the above named Plaintiffs have instituted the above suit against you for recovery of **Rs. 1,72,929/-** together with costs and future interest. You are hereby summoned to appear before the Hon'ble Court in person on the **11th October, 2023** at 10.30 am. In default of your appearance on the day aforementioned, the suit will be heard and determined in your absence.

// By Order of the Court //

N.Venugopala Rao, Advocate
1-2-234/2/1, Plot No. 2/P, Road No. 4, SRL Colony, Kothapeta, Hyderabad, **9849264568.**